RNI NO .TGTEL/25/A4366

## మేడారంలో భక్తి పేరుతో నిలువు దోపిడి



వనదేవతల చెంత ఆధ్యాత్మిక ఉత్సవం.. భక్తులపై మాత్రం ధరల దాడి

5 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :56 శనివారం 31 జనవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ అప్‌డేట్

### కెసిఆర్ కు మరో నోటీసు ఇవ్వనున్న సిట్




న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కీలక దశకు చేరుకుంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరు కావాల్సిందిగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అయితే, గురువారం ఇచ్చిన నోటీసు ప్రకారం కేసీఆర్ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల హడావుడి నెలకొనడం, పార్టీ అంతర్గత సమావేశాల్లో బిజీగా ఉన్న కారణంగా ఆయన విచారణకు రాలేనని సిట్‌కు లేఖ రాశారు.

మరో నోటీసు ఇవ్వనున్న సిట్..

కేసీఆర్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సిట్ అధికారులు, తదుపరి విచారణ తేదీని ఖరారు చేస్తూ రేపు మరో నోటీసు జారీ చేసే అవకాశం ఉంది. ఆ నోటీసులో విచారణకు హాజరు కావాల్సిన ఖచ్చితమైన సమయం, ప్రదేశాన్ని కూడా పేర్కొనబోతున్నట్లుగా తెలుస్తోంది. అయితే, విచారణ ఎక్కడ జరగాలనే అంశంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. చట్టపరమైన నిబంధనల ప్రకారం వయసురీత్యా కేసీఆర్ పోలీస్ స్టేషన్‌కు రానక్కర్లేదని.. ఆయన కోరుకున్న చోట విచారణ జరిపేందుకు సిట్ వెసులుబాటు కల్పించింది. దీంతో హైదరాబాద్ పరిధిలోని నందినగర్ నివాసంలో విచారణ జరపాలని అధికారులు భావిస్తున్నారు. కానీ, ప్రస్తుతం కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో ఉంటున్నందున విచారణ అక్కడే జరగాలని కోరుతున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపియా.

## మరో చారిత్రాత్మక మైలురాయి అధిగమించిన ఏపీ




2 లో

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): ఏపీ రాష్ట్రం పరిపాలనా రంగంలో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా ఐగాట్ కర్మయోగి డిజిటల్ లెర్నింగ్ పోర్టల్‌లో కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లను నమోదు చేసింది. తద్వారా దేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకు 4,290 కోర్సుల్లో సుమారు 80 లక్షల కోర్సు పూర్తి చేసిన సర్టిఫికేషన్లు నమోదయ్యాయి.

## పోక్సో కేసులో నిందితుడుకి 20 ఏళ్ల జైలు శిక్ష



2 లో

## కౌశిక్ రెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండిస్తున్నాం.. బీఆర్ఎస్ పార్టీ ప్రకటన



2 లో

## అరుణాచల్ ప్రదేశ్ అడవుల్లో కార్చిచ్చు.. రంగంలోకి దిగిన భారత వైమానిక దళం



2 లో

## ప్రేమ పేరుతో మోసం, అబార్షన్.. యువతి మృతి



2 లో

## దేవాలయాల్లో చోరీ.. మాటు వేసి పట్టుకున్న గ్రామస్తులు



2 లో

## అజ్ఞాతంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్.. విచారణకు పిలిచే యోచనలో జనసేన అధిష్ఠానం



2 లో

## శ్రీవారి భక్తులకు అలర్ట్.. మార్చి 3న ఆలయం మూసివేత



2 లో




# మధ్యతరగతి ఆశలు-బడ్జెట్ దిశ ఏంటి?


న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్)

- బడ్జెట్ 2026పై మధ్యతరగతి భారీ అంచనాలు
- కొత్త పన్ను విధానానికే కేంద్రం ప్రాధాన్యమా?
- పాత పన్ను విధానం భవితవ్యం ఏంటి?
- సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక రాయితీల డిమాండ్
- సెక్షన్ 80సి, 80డి పరిమితుల పెంపుపై ఆశలు
- ఆరోగ్య బీమా, వైద్య ఖర్చులకు మరింత ఉపశమనం?
- హోమ్ లోన్, HRA డిడక్షన్లపై ఉద్యోగుల ఆశలు
- మధ్యతరగతికి బడ్జెట్ 2026 ఊరట ఇస్తుందా?

మిగతా 2 లో

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న వరుసగా తొమ్మిదవసారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ 2026 సమీపిస్తున్న నేపథ్యంలో మధ్యతరగతి వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బంగారం, వెండి సహా.. ఇతర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో.. కేంద్రం వాటిని తగ్గించేలా నిర్ణయాలు తీసుకుంటుందని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఆదాయ పన్ను విషయంలో మరిన్ని రాయితీలు ఇవ్వాలని ఉద్యోగులు, వ్యాపారులు, పెన్షనర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. గత బడ్జెట్‌లో కొత్త పన్ను విధానానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇచ్చిన నేపథ్యంలో.. ఈసారి కూడా పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించే నిర్ణయాలు వస్తాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఎమ్మెల్యే దానం అనర్హత పిటిషన్.. స్పీకర్ విచారణ వాయిదా



2 లో

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): రాష్ట్రంలో రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత అంశం కీలక దశకు చేరుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేతల ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన అనర్హత పిటిషన్ల

## శబరిమల బంగారం కేసు.. నటుడు జయరామ్‌ను విచారించిన సిట్



2 లో

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి సంబంధించిన బంగారు ఆభరణాల చోరీ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక విచారణ బృందం (సిట్) ప్రముఖ నటుడు జయరామ్ ను చూడా ప్రశ్నించింది.చెన్నైలోని ఆయన స్వగృహంలోనే ఈ విచారణ జరిగినట్లుగా తెలుస్తోంది.

## కూటమి ప్రభుత్వంలో జనసేనకు అన్యాయం

### బొలిశెట్టి సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్




న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్న జనసేన పార్టీకి పదవుల విషయంలో తగిన ప్రాధాన్యత దక్కడం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ఏర్పాటు సమయంలో కుదిరిన ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని, క్షేత్రస్థాయిలో జనసేన కార్యకర్తలు తీవ్ర వివక్షకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పదవుల పంపకంలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కుదిరిన 60-30-10 శాతం నిష్పత్తి ఫార్ములా ఎక్కడా అమలు కావడం లేదని విమర్శించారు. అధికారం కోసం ప్రాణాలకు తెగించి పనిచేసిన జనసేన సైనికులకు నామినేటెడ్ పదవుల విషయంలో మొండిచేయి ఎదురవుతోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా దేవాలయ కమిటీల నియామకాల్లో జనసేనను పూర్తిగా విస్మరించారని బొలిశెట్టి ధ్వజమెత్తారు. విశాఖ ఈస్ట్ నియోజకవర్గ పరిధిలోని ఐదు దేవాలయాలకు కమిటీలను ప్రకటించగా అందులో ఒక్క కమిటీలోనూ కూడా జనసేన కార్యకర్తకు చోటు కల్పించలేదన్నారు. కూటమి ధర్మాన్ని పక్కన పెట్టి, టీడీపీ నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి గెలుపు కోసం రక్తం చిందించిన కార్యకర్తలకు నేడు అన్యాయం జరుగుతోందని.. విశాఖ ఈస్ట్‌లో ఒక్క దేవాలయ కమిటీ కూడా ఇవ్వకపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. పదవుల విషయంతో తమ వాటా తమకు దక్కాల్సిందేనని బొలిశెట్టి చేసిన కామెంట్స్ ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## మీ అక్కను చంపుతున్నా రికార్డు చేస్కో

### కాజల్ హత్యకేసులో సంచలన విషయాలు



2 లో

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): ఢిల్లీ పోలీస్ విభాగంలో స్వాట్ కమాండోగా పనిచేస్తున్న కాజల్ చౌధరి(27).. గర్భిణిగా ఉన్నప్పుడే తన భర్త చేతిలో దారుణ హత్యకు గురైంది. ఈనెల 22న ఆమెను మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ లో క్లర్క్ గా పనిచేస్తున్న భర్త అంకుర్ డంబెల్స్ తో కొట్టి చంపాడు. కుటుంబ ఆర్థిక విషయాల్లో తలెత్తిన గొడవల్లో అంకుర్ కోపంతో తన భార్యను చంపినట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కాజల్ హత్యకు ఆర్థిక విషయాలే కారణమా? మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కాజల్ హత్య కేసులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి.

కాజల్ సోదరుడు నిఖిల్ మీడియాతో మాట్లాడుతూ.. తన అక్కను చంపేముందు అంకుర్ తనకు ఫోన్ చేసి ఆమెను చంపేస్తానని బెదిరించాడని తెలిపాడు. అంతకంటే ముందే తన అక్క తనకు కాల్ చేసి.. అంకుర్ తనను తీవ్రంగా వేధిస్తున్నట్లు చెప్పింది. వెంటనే అంకుర్ తన అక్క ఫోన్ లాక్కొని.. దీనిని రికార్డ్ చేసి పెట్టుకో.. పోలీసులకు ఆధారాలుగా పనికొస్తాయి.. మీ అక్కను చంపుతున్నానని చెప్పాడన్నాడు. వద్దని ఎంత వేడుకున్నా వినలేదని, తన అక్క ప్రాణాన్ని బలితీసుకున్నాడని వాపోయాడు. ఐదురోజులపాటు ప్రాణాలతో పోరాడిన తర్వాత కాజల్ చనిపోయిందని, గాజియాబాద్ ఆస్పత్రికి వెళ్లి చూసుకోవాలని అంకుర్ కాల్ చేసి చెప్పాడు

## కౌశిక్ రెడ్డి పట్ల పోలీసుల తీరును ఖండిస్తున్నాం..
## బీఆర్ఎస్ పార్టీ ప్రకటన

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కరీంనగర్ జిల్లా వీనవంకలో జరిగిన సమ్మక్కసారక్క జాతరలో కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. జాతర ట్రస్ట్ ఛైర్మన్‌గా ఉన్న విజయానంద్ రెడ్డితో కౌశిక్ రెడ్డికి విభేదాలు ఉండటంతో ఇరు వర్గాల మధ్యల గొడవలు జరిగే సూచనలు కనిపించడంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా జాతరకు వెళ్లే సమయంలోనూ కౌశిక్ రెడ్డిని పోలీసులు రోడ్డుపైనే అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాగా కౌశిక్ రెడ్డిని అడ్డుకోవడాన్ని బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా పార్టీ ఖండించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణా రావు ప్రకటన చేశారు. సొంత మండలమైన వీనవంకలో జరుగుతున్న సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా జాతర ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ప్రజాప్రతినిధిగా, శాసనసభ సభ్యుడిగా కౌశిక్ రెడ్డి గారికి ప్రజా ప్రదేశాలను, ముఖ్యంగా మతపరమైన మరియు సాంస్కృతిక మహా కార్యక్రమాలను సందర్శించడం ఒక బాధ్యతగా, విధిగా ఉంటుందన్నారు. సమ్మక్క జాతర వంటి మహత్తరమైన జాతర సందర్భంగా ప్రజల ఇబ్బందులు తెలుసుకొని, సంబంధిత అధికారులకు సూచనలు చేయడం ప్రజాప్రతినిధి యొక్క ముఖ్యమైన కర్తవ్యం. ఈ విధిని నిర్వర్తించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేను అడ్డుకోవడం సరైన చర్య కాదన్నారు. ఎమ్మెల్యేకు ఉన్న రాజ్యాంగబద్ధమైన హక్కులు, ప్రోటోకాల్‌ను గౌరవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జిల్లా పార్టీ స్పష్టం చేస్తోందన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు పునఃసమీక్ష చేయాలని, ప్రజాప్రతినిధుల విధులు మరియు బాధ్యతలను గౌరవిస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా కమిటీ కోరుతోందని తెలిపారు.

## అరుణాచల్ ప్రదేశ్ అడవుల్లో కార్చిచ్చు..
## రంగంలోకి దిగిన భారత వైమానిక దళం

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): అరుణాచల్ ప్రదేశ్ లోని లోహిత్ వ్యాలీ అడవులను వేగంగా భారీ కార్చిచ్చు దహించేస్తోంది. దీంతో అప్రమతమైన రాష్ట్ర అటవీ శాఖ అధికారులు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ తో కలిసి మంటలు సమీపంలోని గ్రామాల వైపు వ్యాపించకుండా 'ఫైర్ లైన్లను' ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ, బలమైన గాలుల వల్ల మళ్లీ ప్రమాదం పొంచి ఉందని అధికారులు పేర్కొన్నారు. సుమారు 9,500 అడుగుల ఎత్తులో ఉన్న పర్వత ప్రాంతాల్లో ఎగసిపడుతున్న మంటలను ఆర్పేందుకు వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆకాశం నుంచి నీటిని చల్లుతోంది. ముఖ్యంగా భారత వైమానిక దళానికి చెందిన Mi-17V5 హెలికాప్టర్లు హిమాలయ పర్వత శ్రేణులలో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల మధ్య దాదాపు ఇప్పటి వరకు 12 వేల లీటర్ల నీటిని మంటలపై కురిపించాయి. లోహిత్ వ్యాలీలోని దుర్భరమైన భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా భూమిపై ఉన్న సిబ్బంది మంటల వద్దకు చేరుకోవడం కష్టతరంగా మారడంతో ఈ గగనతల ఆపరేషన్ చేపట్టారు.

నాగాలాండ్‌లోనూ..

కాగా, ఇదే సమయంలో నాగాలాండ్‌లోని ప్రసిద్ధ జుకో వ్యాలీ లో కూడా కార్చిచ్చు చెలరేగింది. ఈ క్రమంలో అక్కడ చిక్కుకుపోయిన సుమారు 30 మంది పర్యాటకులను పోలీసులు సురక్షితంగా రక్షించారు. తీవ్రమైన చలికాలపు పొడి వాతావరణం, ఎండుగడ్డి, బలమైన గాలుల కారణంగా ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం, అబార్షన్.. యువతి మృతి

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): ప్రేమ పేరుతో మోసం చేసి అబార్షన్ చేయించడంతో వైద్యం వికటించి యువతి మృతి చెందింది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా ఐబీ తాండూర్ లో చోటు చేసుకుంది. తాండూర్ ఐబీ చెందిన భాగ్యలక్ష్మి అనే యువతి హైదరాబాద్ లో ఏఎన్ఎంగా ఉద్యోగం చేస్తోంది. కాగా తాండూర్ గ్రామానికి చెందిన గట్టు జగదీష్ తో గత కొంతకాలంగా భాగ్యలక్ష్మి ప్రేమలో ఉంది. ఈ క్రమంలో ఇద్దరూ దగ్గరవ్వగా యువతి గర్భం దాల్చింది. గర్భస్రావం అయ్యేందుకు జగదీష్ కొన్ని మాత్రలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.


హైదరాబాద్ లో ఆస్పత్రిలో చూపించేందుకు ప్రయత్నించినా అడ్మిట్ చేసుకోలేదు. దీంతో జగదీష్ తనకు కర్నూలులో ఓ ఆస్పత్రి తెలుసు అని చెప్పి తీసుకువెళ్లాడు. అక్కడ వైద్యం చేస్తుండగా వికటించి యువతి మరణించింది. దీంతో యువతి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన జగదీష్ భాగ్యలక్ష్మి అనారోగ్యానికి గురవ్వడంతో తన స్నేహితులతో కలిసి ఆస్పత్రికి తీసుకురాగా మరణించిందని చెప్పాడు. తన సోదరి మృతికి జగదీష్ కారణం అని యువతి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతడి వేధింపుల వల్లనే తన సోదరి మరణించిందని చెప్పాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## దేవాలయాల్లో చోరీ.. మాటు వేసి పట్టుకున్న గ్రామస్తులు

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): చిత్తూరులో ఆలయాలే లక్ష్యంగా సాగుతున్న వరుస దొంగతనాలకు ఎట్టకేలకు బ్రేక్ పడినట్లు అయ్యింది. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని ఓ కాలనీకి చెందిన దొంగను గజ్జలవారిపల్లె గ్రామస్తులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా చిత్తూరుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని దేవాలయాల్లో విగ్రహాల ఆభరణాలు, హుండీ కానుకలు మాయమవుతున్నాయి. దీంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో గజ్జలవారిపల్లె గ్రామస్తులు నిఘాను పెంచారు. మూడు రోజుల క్రితమే కల్లాడు గ్రామంలోని ఆరిమాను గంగమ్మ ఆలయంలో అమ్మవారి మంగళ సూత్రాలు దొంగతనానికి గురవ్వడంతో అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో గజ్జలవారిపల్లెలోని నల్లగంగమ్మ ఆలయంలో చోరీకి యత్నిస్తుండగా, గ్రామస్తులు ఆ దొంగను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆగ్రహంతో ఉన్న స్థానికులు అతడిని సమీపంలోని చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఆ వ్యక్తి పలమనేరు పట్టణానికి చెందినవాడిగా గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన వస్తువుల వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వరుస దొంగతనాలతో భయాందోళనలో ఉన్న ప్రజలు, దొంగ పట్టుబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆలయాల్లో రక్షణ కల్పించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి ఈ దొంగతనాల వెనుక ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారని సమాచారం.

## శ్రీవారి భక్తులకు అలర్ట్.. మార్చి 3న ఆలయం మూసివేత



న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయాన్ని మార్చి 3వ తేదీన యూసివేయనున్నారు. ఈ మేరకు టీటీడీ ప్రకటన విడుదల చేసింది. చంద్రగ్రహణం కారణంగా ఆ రోజున ఆలయాన్ని మూసివేయనున్నట్టు ప్రకటించింది. మధ్యాహ్నం 3.20 నిమిషాలకు గ్రహణం ప్రారంభమై సాయంత్రం 6.47 నిమిషాలకు పూర్తవుతుందని పేర్కొంది. సాధారణంగా గ్రహణం సమయానికి ఆరు గంటలు ముందుగానే ఆలయాన్ని మూసివేయడం అనేది అనవాయితీ. ఈ నేపథ్యంలోనే ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30నిమిషాల వరకు ఆలయాన్ని మూసివేయనున్నారు. కాబట్టి తిరుమల వెళ్లాలని ప్లాన్ చేసుకునే భక్తులు అలర్ట్ గా ఉండటం మంచింది. ఒకవేళ టికెట్లు బుక్ చేసుకుంటే దర్శనం కోసం ఎదురుచూడాల్సి వచ్చి మరో రోజు కూడా తిరుమలలోనే ఉండాల్సి వస్తుంది.

## మధ్యతరగతి ఆశలు - బడ్జెట్ దిశ ఏంటి? బడ్జెట్ 2026పై మధ్యతరగతి భారీ అంచనాలు

మొదటి పేజీ తరువాయి

పాత పన్ను విధానంపై అనిశ్చితి

బడ్జెట్ 2025లో ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో కీలక మార్పులు చేసింది. వార్షిక ఆదాయం రూ.12 లక్షల వరకు ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు కల్పించింది. అలాగే ఉద్యోగులకు ఇచ్చే స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75 వేలకు పెంచింది. సెక్షన్ 87ఏ కింద ఇచ్చే రిబేట్‌ను కూడా రూ.60 వేల వరకు పెంచడంతో అనేక మంది మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు పన్ను భారం తగ్గింది. అయితే ఈ ప్రయోజనాలు ఎక్కువగా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నవారికే పరిమితమయ్యాయి. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ప్రస్తుతం పాత పన్ను విధానం భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ప్రభుత్వం ఈ విధానాన్ని పూర్తిగా తొలగిస్తుందా, లేక కొనసాగిస్తూ మరిన్ని రాయితీలు ఇస్తుందా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. గత కొన్నేళ్లుగా సెక్షన్ 80సి, 80డి, హోమ్ లోన్ వడ్డీ మినహాయింపు, చీూా ప్రయోజనాల్లో ఎలాంటి పెంపు జరగలేదు. కొత్త విధానంలో వరుసగా రాయితీలు వస్తుండటంతో, పాత విధానాన్ని ఎంచుకున్నవారు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. పన్ను చెల్లింపుదారులు రోజువారీగా ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నారు. ఐటీ రిటర్న్ రిఫండ్‌ల ఆలస్యం, AISలో పొరపాట్లు, TDS సంబంధిత సమస్యలు, అనవసర నోటీసులు వంటి అంశాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం చూపితే పన్ను వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు కొత్త పన్ను విధానంలో ప్రత్యేక మినహాయింపులు లేకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. వృద్ధులకు ప్రత్యేక స్లాబ్స్, ఎక్కువ రిబేట్లు, ఆరోగ్య వ్యయాలకు అదనపు డిడక్షన్లు కల్పించాలని డిమాండ్ పెరుగుతోంది. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో వృద్ధులకు ఇది ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు.

సెక్షన్ 80సీ, 80డీ పరిమితులు పెరుగుతాయా?

ఇక మధ్యతరగతి వర్గం ఎక్కువగా కోరుతున్న అంశాల్లో సెక్షన్ 80సి, 80డి పరిమితుల పెంపు ప్రధానంగా ఉంది. ప్రస్తుతం సెక్షన్ 80సీ కింద గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు మాత్రమే మినహాయింపు లభిస్తోంది. ఇందులో లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం, పీఎఫ్, పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ మ్యూచువల్ ఫండ్స్, పిల్లల ఫీజులు వంటి పెట్టుబడులు చేరుతాయి. అంటే భవిష్యత్ కోసం చేసే పొదుపుపై ప్రభుత్వం ఇచ్చే పన్ను రాయితీ ఇదే. ఈ పరిమితిని పెంచితే ప్రజలు మరింత సేవింగ్స్ చేయడానికి ప్రోత్సాహం లభిస్తుందని నిపుణులు అంటున్నారు.

అలాగే సెక్షన్ 80డి కింద ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను మినహాయింపు లభిస్తుంది. ప్రస్తుతం సాధారణంగా కుటుంబానికి రూ.25 వేల వరకు, సీనియర్ సిటిజన్లకు రూ.50 వేల వరకు డిడక్షన్ లభిస్తోంది. అయితే బీమా ప్రీమియాలు, వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమితులు సరిపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అందుకే 80డి పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

స్టాండర్డ్ డిడక్షన్ రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షలకు?


బడ్జెట్ 2026లో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75 వేల నుంచి రూ.1 లక్షకు పెంచాలని, అలాగే పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచాలని కూడా మధ్యతరగతి వర్గాలు కోరుతున్నాయి. ఇలా చేస్తే ఉద్యోగులు, పెన్షనర్లు తమ నెలవారీ ఈఎంఐలు, ఇంటి ఖర్చులు, పిల్లల చదువు ఖర్చులను సులభంగా నిర్వహించగలుగుతారని భావిస్తున్నారు.

ఇళ్ల ధరలు, అద్దెలు పెరుగుతున్న నేపథ్యంలో హోమ్ లోన్ వడ్డీపై ఇచ్చే సెక్షన్ 24(బి) డిడక్షన్‌ను పెంచాలని, HRA పరిమితులను కూడా సవరించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లో నివసించే వారికి ఇది పెద్ద ఊరటగా మారనుంది. దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించేందుకు చీూా, ఆరోగ్య బీమా, సార్వభౌమ గోల్డ్ బాండ్లపై మరిన్ని పన్ను ప్రయోజనాలు ఇవ్వాలని డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా SGBలను తిరిగి ప్రారంభించాలని పెట్టుబడిదారులు కోరుతున్నారు.

ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో దీన్ని రూ.15 లక్షలకు పెంచాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందిస్తే మధ్యతరగతికి భారీ ఊరట లభించే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డిడక్షన్లు పెద్దగా లేని వారికి కొత్త పన్ను విధానం అనుకూలంగా ఉంటుంది. అయితే ఇన్సూరెన్స్, హోమ్ లోన్, సేవింగ్స్ ఉన్నవారికి ఇప్పటికీ పాత పన్ను విధానమే లాభదాయకంగా ఉంది. కొత్త విధానంలో కొంతమేర డిడక్షన్లు జోడిస్తే ఈ తేడా తగ్గే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే బడ్జెట్ 2026లో ప్రభుత్వం పన్ను విధానంలో సరళత, స్పష్టత, స్థిరత్వంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. పాత విధానాన్ని కొనసాగిస్తుందా, లేక పూర్తిగా కొత్త విధానానికే ప్రాధాన్యం ఇస్తుందా అన్నది ఈ బడ్జెట్‌లో తేలనుంది. మధ్యతరగతి వర్గాలు మాత్రం తమపై పన్ను భారం తగ్గించే నిర్ణయాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి.

## ఎమ్మెల్యే దానం అనర్హత పిటిషన్..
## స్పీకర్ విచారణ వాయిదా



న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): రాష్ట్రంలో రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత అంశం కీలక దశకు చేరుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేతల ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ శుక్రవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో విచారించారు. అయితే, మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున విచారణ వాయిదా వేయాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు. దీంతో స్పీకర్ ఫిబ్రవరి 18న విచారిస్తానని ప్రకటించారు.

అయితే, విచారణకు పిటిషన్ వేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన తరపు న్యాయవాదులు హాజరయ్యారు. మరోవైపు దానం నాగేందర్ తన న్యాయవాదులతో విచారణకు హాజరయ్యారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు విధించిన గడువు రేపటితో ముగియనుండటంతో స్పీకర్ విచారణను వేగవంతం చేశారు. గతంలో ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న మెజారిటీ ఎమ్మెల్యేల పిటిషన్లను స్పీకర్ కొట్టేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దానం నాగేందర్ విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.


## శబరిమల బంగారం కేసు.. నటుడు జయరామ్‌ను విచారించిన సిట్

మొదటి పేజీ తరువాయి

చెన్నైలోని ఆయన స్వగృహంలోనే ఈ విచారణ జరిగినట్లుగా తెలుస్తోంది. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో జయరామ్‌కు ఉన్న పరిచయంపై అధికారులు ఆరా తీశారు. 2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ పొట్టి ఆధ్వర్యంలో జరిగిన ఓ పూజా కార్యక్రమంలో జయరామ్ పాల్గొన్నారు. శబరిమల ఆలయానికి చెందిన ద్వారపాలకుల విగ్రహాల బంగారు కవచాలను మరమ్మతుల కోసం చెన్నైకి తరలించిన సమయంలో, ఆ కవచాలను ఉంచి ఈ పూజలు నిర్వహించినట్లుగా అధికారులు గుర్తించారు.

ఈ క్రమంలోనే సిట్ విచారణ సందర్భంగా నటుడు జయరామ్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం భక్తితో ఆహ్వానం మేరకే తాను ఆ రోజు పూజలో పాల్గొన్నానని క్లారిటీ ఇచ్చారు. అంతకు మించి నగలు మాయమైన వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో జయరామ్‌ను ఓ సాక్షిగా పరిగణించి ఆయన స్టేట్‌మెంట్‌ను సిట్ రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది.

## అజ్ఞాతంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్..
### విచారణకు పిలిచే యోచనలో జనసేన అధిష్టానం



న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. బాధితురాలు వరుసగా వీడియోలు విడుదల చేస్తూ సంచలన విషయాలు బయటపెడుతుండటంతో ఈ వివాదం ముదురుతోంది. మరోవైపు ఎమ్మెల్యే తమపై వస్తున్న ఆరోపణలకు కౌంటర్‌గా ఓ వీడియోను విడుదల చేసి అజ్ఞాతంలోకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే జనసేన పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకున్నది. విచారణకు పిలిపించే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే, లీగల్ ఓపినియన్ తీసుకున్నాకే ఎమ్మెల్యే శ్రీధర్ బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

కాగా, ఓ మహిళా ప్రభుత్వ ఉద్యోగి ఎమ్మెల్యే శ్రీధర్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఏడాదిన్నర కాలంగా తనను వేధించారని, ఐదుసార్లు గర్భస్రావం చేయించారని ఆమె వాపోయారు. తాను సంక్రాంతి సమయంలోనే సీఎం చంద్రబాబు కు కూడా నారావారిపల్లెలో అర్జీ ఇచ్చానని ఆమె వెల్లడించారు. అయితే, తనపై వస్తున్న ఆరోపణలు ముమ్మాటికీ రాజకీయ కుట్రని అరవ శ్రీధర్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు 'డీప్ ఫేక్' అని, తనను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా నిజానిజాలు తేల్చేందుకు టి.శివశంకర్, తంబళ్లపల్లి రమాదేవి, టీసీ వరుణ్‌లతో త్రిసభ్య కమిటీని నియమించారు.

## మరో చారిత్రాత్మక మైలురాయి అధిగమించిన ఏపీ

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం సమర్థవంతమైన పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కొనసాగుతోంది.

సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర అభ్యాస ప్రక్రియకు నిదర్శనమని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలనా దక్షత, నాయకత్వ లక్షణాలపై శిక్షణ పొందడం ద్వారా ఏపీ యంత్రాంగం 'ఫ్యూచర్ రెడీ'గా మారుతోందని ఆయన పేర్కొన్నారు. కేవలం గణాంకాల పరంగానే కాకుండా ఈ శిక్షణ వల్ల క్షేత్రస్థాయిలో పాలన మరింత సులభతరం అవుతుందన్నారు. తద్వారా పౌర సేవల్లో నాణ్యత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్, సామర్థ్య పెంపుదల విషయంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని సీఎం అభిప్రాయపడ్డారు.

## మీ అక్కను చంపుతున్నా రికార్డు చేస్కో
## కాజల్ హత్యకేసులో సంచలన విషయాలు



న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): ఢిల్లీ పోలీస్ విభాగంలో స్వాట్ కమాండోగా పనిచేస్తున్న కాజల్ చౌధరి(27).. గర్భిణిగా ఉన్నప్పుడే తన భర్త చేతిలో దారుణ హత్యకు గురైంది. ఈనెల 22న ఆమెను మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ లో క్లర్క్ గా పనిచేస్తున్న భర్త అంకుర్ డంబెల్స్ తో కొట్టి చంపాడు. కుటుంబ ఆర్థిక విషయాల్లో తలెత్తిన గొడవల్లో అంకుర్ కోపంతో తన భార్యను చంపినట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కాజల్ హత్యకు ఆర్థిక విషయాలే కారణమా? మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కాజల్ హత్య కేసులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి.

కాజల్ సోదరుడు నిఖిల్ మీడియాతో మాట్లాడుతూ.. తన అక్కను చంపేముందు అంకుర్ తనకు ఫోన్ చేసి ఆమెను చంపేస్తానని బెదిరించాడని తెలిపాడు. అంతకంటే ముందే తన అక్క తనకు కాల్ చేసి.. అంకుర్ తనను తీవ్రంగా వేధిస్తున్నట్లు చెప్పింది. వెంటనే అంకుర్ తన అక్క ఫోన్ లాక్కొని.. దీనిని రికార్డ్ చేసి పెట్టుకో.. పోలీసులకు ఆధారాలుగా పనికొస్తాయి.. మీ అక్కను చంపుతున్నానని చెప్పాడన్నాడు. వద్దని ఎంత వేడుకున్నా వినలేదని, తన అక్క ప్రాణాన్ని బలితీసుకున్నాడని వాపోయాడు. ఐదురోజులపాటు ప్రాణాలతో పోరాడిన తర్వాత కాజల్ చనిపోయిందని, గాజియాబాద్ ఆస్పత్రికి వెళ్లి చూసుకోవాలని అంకుర్ కాల్ చేసి చెప్పాడు.

పోలీసులకు దీనిపై సమాచారమిచ్చి ఆస్పత్రికి వెళ్లగా.. గర్భంలో ఉన్న బిడ్డ సహా తన అక్క చనిపోయిందని ఏడ్చాడు. తల్లి మాట్లాడుతూ.. 2023లో కాజల్ - అంకుర్ లకు వివాహం జరిపించామని, ఆ సమయంలో భారీగా కట్నకానుకలు ఇచ్చామన్నారు. కానీ అత్తింటివారు అదనపు కట్నం కోసం వేధిస్తూనే ఉన్నారని ఆరోపించింది.

## పోక్సో కేసులో నిందితుడుకి 20 ఏళ్ల జైలు శిక్ష

న్యూస్ డెస్క్, 30 జనవరి (తెలుగు గళం న్యూస్): పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు పోక్సో కోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. కోర్టు న్యాయమూర్తి కె.శైలజ ఈ తీర్పును గురువారం వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగరాయకొండ మండలానికి చెందిన కళ్లగుంట హరి (22) జనవరి 14, 2019న ఇంటి వద్ద ఆడుకుంటున్న 7 ఏళ్ల బాలికను మభ్యపెట్టాడు. బాలికను భవనంపైకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు సింగరాయకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నాటి ఒంగోలు ఎస్డీపీఓ రాధేశ్ మురళీ ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనంతరం కోర్టులో ఛార్జిషీట్ వేశారు.

పోలీసులు ఎప్పటికప్పుడు సాక్షలను కోర్టులో హాజరుపరిచారు. జిల్లా ఎస్పీ మార్గదర్శనంలో పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపించారు. సరైన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితుడిపై నమోదు చేసి నేరారోపణలను నిరూపించారు. దీంతో జనవరి 29, 2026న ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ తీర్పును వెలువరించారు. నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అదే విధంగా బాధిత బాలికకు మూడు లక్షల రూపాయల కంపెన్సేషన్ ను ప్రకటించారు.

కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు. అత్యాచారాలకు పాల్పడే వ్యక్తులకు ఇటువంటి తీర్పులు గుణపాఠంగా నిలవాలన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే తల్లిదండ్రులకు చెప్పాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

పై కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, కోర్టు లైజన్ ఏఎస్ఐ ఇ.వి.స్వామి, కానిస్టేబుల్ యల్లమంద, ఎస్.కొండ హెడ్ కానిస్టేబుల్ రంగారావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాస రావులకు ఎస్పీ ప్రత్యేక అభినందలను తెలియజేశారు.


## జనగామ మున్సిపాలిటీ7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా సాజిత్ ఖమర్ నామినేషన్



తెలుగు గళం న్యూస్ జనగామ జనవరి 30: జనగామ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 7వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సాజిత్ ఖమర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వార్డు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.ర్యాలీకి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు.ఈ సందర్భంగా జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలీం మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ సాజిద్ సతీమణి ఖమర్ కు 7వ వార్డు నుంచి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, సాజిత్ ఖమర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఎజాజ్, నాయకులు మహమ్మద్ గులాం భాయ్, మహమ్మద్ యాకుబ్ పాషా, సల్మాన్, అమీర్, రిజ్వాన్, అలాగే శివ, ప్రదీప్, నరసింహులు, అమరిన్ బేగం, గౌసియా బేగం తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ కు హాజరైన తల్లాడ మాజీ ఎంపీ దొడ్డ శ్రీనివాస రావు

### కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,స్థానిక నాయకులు



తల్లాడ జనవరి 30,గళం న్యూస్: తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన షేక్ కరీం సాహెబ్ గాలంబి దంపతుల కుమారుడు చిరంజీవి సైద్ పాష వివాహం భద్రాది కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామ వాస్తవ్యులు షేక్ ఖాసిం జరీనా బేగం దంపతుల ఏకైక పుత్రిక చిరంజీవి సానియా బేగంతో ఘనంగా జరిగింది. శుక్రవారం నూతన వధూవరుల వివాహ రిసెప్షన్ వేడుక అన్నారుగూడెం గ్రామంలో స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ సీనియర్ నాయకులు గోన వీరయ్య, యువజన నాయకులు సుంకర శ్రీనివాసరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ వల్ల

### గార్ల ప్రాంత భూములను ఎడారిగా మార్చే ప్రయత్నం



తెలుగు గళం న్యూస్, గార్ల / జనవరి 30, మహబూబాబాద్ : మున్నేరు జల సాధన కమిటీ సమావేశం మున్నేరు జలసాధన కమిటీ కో– కన్వీనర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనువాస్ అధ్యక్షతన బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు పంటలు పండడానికి పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న భూములకు పుష్కలంగా నీరున్నటువంటికి మళ్లీ పాలేరు జలాశయానికి మున్నేరు నీళ్లను తలరించడం కోసం జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ను చేపట్టి ఈ ప్రభుత్వం ఈ ప్రాంత భూములను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కెనాల్ నిర్మాణాన్ని తక్షణమే రద్దుచేసి, గతలో ప్రభుత్వ ఇచ్చిన జీవో నెంబర్ 1076 ప్రకారం రెండేళ్లగడ్డ దగ్గర మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ఆయన కోరారు. పాలేరు మున్నేరు లింకు కెనాల్ నిలుపుదల కోసం మున్నేరు జలసాధన కమిటీ, రైతులు, ప్రజలందరూ కలిసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకొని ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ కో – కన్వీనర్స్ పానుగంటి రాధాకృష్ణ, కందునూరు శ్రీనివాస్, గిన్నారపు మురళితారకరామారావు, జడ సత్యనారాయణ, కత్తి సత్యం, నక్క శివకృష్ణ, ఇర్రి రవి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

## 18కి 18 వార్డుల్లో గెలుపే లక్ష్యం-ఎంపీ డా. కడియం కావ్య






తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, జనవరి 30: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని, 18కి 18 వార్డుల్లో విజయం సాధించి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనపూర్ మున్సిపాలిటీ నాయకులు, ఆశావహులు, వార్డు ఇన్‌చార్జ్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కడియం కావ్య మాట్లాడుతూ..మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బేదాభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజాధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇస్తుందని, దీనిపై పీసీసీ సర్వే ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవకాశం రాకపోయిన వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కాపాడుకుంటుందని భరోసా ఇచ్చారు.ప్రతిపక్ష నాయకులు ఎలాగైనా ఘనపూర్ మున్సిపాలిటీలో గెలవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చిన్న చిన్న సమన్వయ లోపాలు కూడా పార్టీకి నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీతోనే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్న ఆమె, ఇప్పటికే రూ.50 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరో రూ.50 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరిదని హామీ ఇచ్చారు.18కి 18 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పని చేయాలని, కార్యకర్తలకు తాము పూర్తి స్థాయిలో అండగా ఉంటామని డా. కడియం కావ్య తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, అభ్యర్థులు, వివిధ మండలాల నుంచి వచ్చిన వార్డు ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన మున్సిపాలిటీ నామినేషన్లు


- చివరి రోజు కావడం తో హడావిడిలో వివిధ పార్టీల అభ్యర్థులు
- చివరి రోజు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ గణేష్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన తొర్రూర్ ఆర్డీవో గణేష్ ,తాసిల్దార్ కే కృష్ణవేణి పరిశీలించారు. మరిపెడ మున్సిపాలిటీలో శుక్రవారం మూడవ రోజున ముగిసే వరకు 99 నామినేషన్లు దాఖలు కాగా 15 వార్డులకు మొత్తం 133 నామినేషన్లు దాఖలు చేసినట్లు మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయనంద్ తెలిపారు. మున్సిపాలిటీలో15 వార్డులకు శుక్రవారం వివిధ పార్టీల నుండి నామినేషన్ దాఖలు చేశారు బిజెపి నాలుగో వార్డ్ పాలువాయి భాస్కర్, ఐదవ వార్డు జక్కుల నాగరాజు ఏడవ వార్డు భూక్య కాంతమ్మ పదవ వార్డు బిఆర్ఎస్ నుంచి బాదావత్ బేబీ శ్రీ రవి నాయక్, సిపిఎం ఐదో వార్డు నుండి అల్వాల మహేష్ ఎనిమిదవ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బానోత్ ఝాన్సీ వెంకన్న8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుగులోతు ప్రియాంక రవి నాయక్ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కాలం సునీత రవీందర్ రెడ్డి13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మా రెడ్డి నాగేంద్రఏడవ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి మూడు సునీత శ్రీ కుమార్ఆరో వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గంధసిరి పద్మ అంబరీష గౌడ్ 12వ వార్డు నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా భయ్యా బిక్షంఆరవ వార్డు కాంగ్రెస్ నుండి మెరుగు రాము12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అజిల్9వ వార్డు నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా గుగులోత్ గోరి రవీందర్, పదవ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇస్లావత్ మౌనిక వినోద్ కుమార్రెండో అవార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నుంచి షేక్ తాజుద్దీన్, బిఆర్ఎస్ అభ్యర్థి ఏడో వార్డు నుంచి గుగులోత్ శోభ రాణి ఐదో వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కుడితి కరుణ మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ ఏడవ వార్డు సోనియా రెడ్డి సోనియా రెడ్డిఆరో వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గుండ గాని పోలమ్మ వెంకన్నసిపిఎం పార్టీ నాలుగవ వార్డు నుంచి శైలజ ఎల్లయ్యసిపిఎం పార్టీ 8వ వార్డు నుంచి అల్వాల ఎల్లమ్మ నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్







## వైరా ఏసిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల జర్నలిస్ట్ లు



తల్లాడ గళం న్యూస్.30.1.2026 వైరా నియోజకవర్గ నూతన ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన సాదుల సారంగపాణి నీ శుక్రవారం వైరా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల జర్నలిస్టులు.ఈ సందర్భంగా ఏసీపీని తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ,ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్,షేక్ ముస్తఫా,అప్పిరెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల జర్నలిస్టులు వెంకట చలపతి గౌడ్,తోట నవీన్,రుద్రాక్ష నరసింహచారి,షేక్ మెహరాజ్, పున్నం శ్రీనివాసరావు,గొల్లమండల నాగబాబు,ధూపాటి నరేష్ రాజు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ పురంలో పౌర హక్కుల దినోత్సవం



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో "నేషనల్ సివిల్ రైట్స్ డే"ఎమ్. ఆర్. ఓ. వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ లపై జరిగే అట్రాసిటీ నిరోధించ డానికి, ప్రజలకు అవగాహన కల్పించారు. సామాజికంగా వారిని దూరం పెట్టడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, దేవాదాసీలుగా చెయ్యకూడదని, ప్రజలంతా కలిసి సోదరభావంతో ఉండాలని, ఏ సమస్య ఉన్నా, తన దృష్టికి తీసుకొని వస్తే తన పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు.గ్రామంలో వంద శాతం రేషన్ కార్డులు ఇచ్చేందుకు కృషి చేశానని, పెన్షన్ లాంటి పై స్థాయిలో నిర్ణయాలు జరిగే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి, అర్హులైన వారికి వచ్చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సివిల్ రైట్స్ కమిటీ మెంబర్ రవికుమార్, మరియు ముఖ్య అతిధిగా సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్,సీ సీ లు కొమురయ్య, దేవేంద్ర,ఆర్ ఐ భారతి, గ్రామ పాలనా అధికారి సారంగపాణి, సామాజిక కార్యకర్త కుమ్మజెల్ల రాంబాబు తోపాటు, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, డీలర్, పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరాలి

### మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురవేసి అవినీతి అరాచకాల కాంగ్రెస్ పాలనకు ముగింపు పలకాలని మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ ఎన్నికలపై మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ తో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలు 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు నిలదీయాలని ఈ సందర్భంగా కోరారు.రెండు ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుండి ప్రతికార రాజకీయాలు,అరాచకావూ రాజకీయాలను కొనసాగిస్తున్నదనీ ఆరోపించారు.మట్టి బిడ్డలను మోసం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని, కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు, మా గుడాలు మా రాజ్యం అంటూ తండాలను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కి మన బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం బీడు భూములను పచ్చని మగాన్ని చేసింది మన భారత రాష్ట్ర సమితి అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కొత్త హామీలతో మరోసారి పట్టణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదనీ దీనిని ప్రజలు గమనించి కాంగ్రెస్ అంతానికి ముగింపు పలకాలని ప్రజలను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.సమన్వయం చేసుకొని గెలుపు దిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామడుగు అచ్యుతరావు,కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి గౌడ్, సర్పంచ్ అయూబ్ పాషా,అజ్మీరా రెడ్డి,ముకేశ్, దుస్సా నర్సయ్య,పర్శరాములు,లతీఫ్,అప్సర్,గంధసిరి కృష్ణ, గంగారాబోయిన రమేష్,బిఆర్ స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతి పితాకు ఘన నివాళులు

### మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/జనవరి 30: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట టౌన్ లోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:"సత్యం, అహింస, త్యాగం అనే విలువలతో దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు మహాత్మా గాంధీ. ఆయన ఆలోచనలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం. ప్రజాసేవలో నిజాయితీ, పాలనలో పారదర్శకత, సమాజంలో ఐక్యతే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు. అలాగే యువత గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకొని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా శాంతిసౌభ్రాతృత్వాలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మొహమ్మద్ చోటే, అక్బర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.




సత్తుపల్లి రూరల్ జనవరి 30 ( తెలుగు గళం):సత్తుపల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వినుకొండ రమేష్ నామినేషన్ దాఖలు చేశారు వినుకొండ రమేష్ పట్టణ టీడీపీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి విజయం చేకూర్చాలని 8వ వార్డు ప్రజలను అభ్యర్దిస్తున్నారు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు ఈ నామినేషన్ కార్యక్రమంలో పోట్రూ వెంకట రామారావు గన్నేని రాం ప్రసాద్ తిమ్మిడి రాంబాబు కాకర్లపల్లి వైస్ ప్రెసిడెంట్ చెన్నోజు రాధాకృష్ణ పలగాని రమ్య మల్లూరు మోహన్ రాచర్ల చందు మోహన్ రావు ఉండవల్లి శ్రీకాంత్ కొంగల చెన్నకేశవ ఒబిలినేని గణేష్ గన్నేని రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కుంభమేళా-మేడారం మహాజాతర

## అడవుల ఒడిలో అఖండ విశ్వాసం... కోట్లాది భక్తులతో కదిలిన గిరిజన చరిత్ర





తెలుగు గళం న్యూస్ ములుగు మేడారం: భారతదేశంలో భక్తి,విశ్వాసం,ప్రజల చరిత్ర ఒకేచోట మేళవించే మహోత్సవాల్లో సమ్మక్కసారలమ్మ మేడారం జాతరకు ప్రత్యేక స్థానం ఉంది.ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఈ మహాజాతరకు ఈ ఏడాది కూడా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది కాదు కోట్లాది మంది భక్తులు తరలివచ్చారు.అడవుల మధ్య ఉన్న చిన్న గ్రామమైన మేడారం, జాతర రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద తాత్కాలిక నగరంగా రూపాంతరం చెందింది. ఆలయ గోపురాలు లేకుండా, విగ్రహాలు లేకుండా, ప్రకృతినే సాక్షిగా చేసుకొని జరిగే ఈ జాతరను ప్రజలు గౌరవంగా "తెలంగాణ కుంభమేళా"గా అభివర్ణిస్తున్నారు.

**ఇది పండుగ కాదు... గిరిజన పోరాట చరిత్ర**

మేడారం జాతర ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు. ఇది గిరిజనుల ఆత్మగౌరవానికి, న్యాయ పోరాటానికి నిలువెత్తు చిహ్నం. కాకతీయుల కాలంలో గిరిజనులపై విధించిన అధిక పన్నులు, అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఈ జాతర మూలం.గిరిజనుల కథనాల ప్రకారం, ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరనారి సమ్మక్క పాలకులకు ఎదురొడ్డి నిలిచింది. చివరకు యుద్ధభూమిలో కాకుండా అడవుల్లో అదృశ్యమైందని, ఆ అదృశ్యమే ఆమెను దేవతగా మార్చిందని గిరిజనులు విశ్వసిస్తారు. అందుకే సమ్మక్కకు ఆలయం లేదుడ శిలా విగ్రహం లేదుడ అడవే ఆమె నివాసం.



**సారలమ్మ -తల్లి అడుగుజాడల్లో నడిచిన అమరురాలు**

సమ్మక్క కుమార్తె సారలమ్మ తల్లి వెంట యుద్ధరంగంలోకి వెళ్లి వీరమరణం పొందినట్లు గిరిజన గాథలు చెబుతాయి.తల్లికుమార్తె కలయికే మేడారం జాతరకు హృదయం. అందుకే ఈ జాతరలో భక్తులు సమ్మక్క, సారలమ్మలను అత్యంత భావోద్వేగంతో దర్శించుకుంటారు.

**ఆచారాల క్రమం-అడవుల నుంచి దేవతల ఆగమనం**

మేడారం జాతర సంప్రదాయబద్ధంగా పలు దశల్లో జరుగుతుంది.మొదట అడవుల నుంచి సమ్మక్క ఆగమనం, ఆపై సారలమ్మ ఆగమనం,అనంతరం పగిడిద్దరాజు, నాగోబా దేవతల రాకతో జాతర పరిపూర్ణతను సంతరించుకుంటుంది.ఈ సమయంలో మేడారం అడవులు "జయ సమ్మక్కడ జయ సారలమ్మ" అనే నినాదాలతో మార్మోగుతాయి. కాలినడకన, కుటుంబ సమేతంగా, బోనాలు









మోస్తూ భక్తులు మేడారానికి చేరుకోవడం విశేషంగా కనిపిస్తుంది.

**బంగారం కానుక-అపూర్వ విశ్వాస సంప్రదాయం**

మేడారం జాతర ప్రత్యేకతల్లో అత్యంత విశిష్టమైనది బంగారం కానుక.మొక్కులు తీర్చుకున్న భక్తులు తమ సామర్థ్యానికి అనుగుణంగా బంగారాన్ని అమ్మవార్లకు సమర్పిస్తారు.ఇది ఎలాంటి బలవంతం లేకుండా, పూర్తిగా స్వచ్ఛందంగా జరిగే సంప్రదాయం. భక్తుల విశ్వాసానికి ఇది పరాకాష్టగా భావించబడుతోంది.

**కులమతాలకు అతీతంగా జనసంద్రం**

ఈ జాతరలో కుల, మత, ప్రాంత భేదాలకు ఎలాంటి స్థానం లేదు. అన్ని వర్గాల ప్రజలు ఒకే వరుసలో నిలబడి దేవతలను దర్శించుకుంటారు.సామాజిక సమానత్వానికి ఇది గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది.

**ప్రభుత్వ విస్తృత ఏర్పాట్లు -రూ.251 కోట్లతో మౌలిక వసతులు**

కోట్లాది భక్తులు తరలివచ్చే మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది జాతర నిర్వహణ కోసం రూ.251 కోట్లకు పైగా నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించారు.

రహదారుల అభివృద్ధి, తాత్కాలిక వంతెనల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుత్, పారిశుద్ధ్య చర్యలు, వైద్య శిబిరాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు వంటి పనులను సమన్వయంతో పూర్తి చేశారు.

**టీఎస్ఆర్టీసీ 4 వేల ప్రత్యేక బస్సులు**

భక్తుల రాకపోకల కోసం టీఎస్ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపింది. ముఖ్య నగరాలు, జిల్లా కేంద్రాల నుంచి మేడారం, తాడ్వాయి, వాజేడు ప్రాంతాలకు నేరుగా బస్సులు ఏర్పాటు చేయడంతో భక్తులకు భారీ ఉపశమనం లభించింది.

**భారీ పోలీస్ బందోబస్తు - డ్రోన్లతో నిఘా**

జాతర సందర్భంగా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. వేలాది మంది పోలీసులు, హోంగార్డులు, ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా జాతర ప్రాంగణాన్ని నిరంతరం పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేశారు.

వైద్య సేవలు - పారిశుద్ధ్య చర్యలు

జాతర ప్రాంతంలో మొబైల్ హాస్పిటల్స్, అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 24 గంటల సేవలు అందించారు. పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు.

**గిరిజన సంస్కృతికి ప్రపంచ వేదిక**

మేడారం జాతర గిరిజనుల జీవన విధానం, నృత్యాలు, పాటలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తోంది. ఇది ఒక పండుగ మాత్రమే కాదు–గిరిజన సంస్కృతికి జీవంత ప్రదర్శన.

**తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు**

తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత మేడారం జాతరకు మరింత ప్రాధాన్యం లభించింది. రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపులో ఈ జాతర కీలక స్థానాన్ని సంపాదించింది.

**మేడారం జాతర అంటే –**
**తెలంగాణ చరిత్రకు అద్దం**
**గిరిజన ఆత్మకు గళం**
**న్యాయ పోరాటానికి చిరునామా.**

**ఇది ఒక పండుగ కాదు**
**ఒక ప్రజల ఉద్యమం**
**తెలంగాణకు చిరంజీవి చిహ్నం.**

## రాజీవ్ కాలనీ ప్రచారంలో దూసుకుపోతున్న రామిశెట్టి ఫ్యామిలీ



సత్తుపల్లి రూరల్ జనవరి 30 (తెలుగు గళం) రాజీవ్ కాలనీ ఆశీస్సులు – రామిశెట్టి ఫ్యామిలీకే మన ఓటు.. "ప్రజల మనిషి.. పేదల పెన్నిధి.. ష్టాల్లో తోడుండే మన కృష్ణన్న రాజీవ్ కాలనీలో ఏ సమస్య వచ్చినా తన సొంత సమస్యగా భావించి, మనందరి వెంట ఉండి పరిష్కారం చూపే నాయకత్వం మన రామిశెట్టి రాజేశ్వరి కృష్ణ గారిది మన వార్డు కోసం రామిశెట్టి రాజేశ్వరి కృష్ణ గారి హామీలు: భక్తి మార్గం: రాజీవ్ కాలనీలో అద్భుతమైన బొడ్రాయి నిర్మాణం చేపట్టే బాధ్యత నాది. ఆహ్లాదకర వాతావరణం: కాలనీలో పార్కును అభివృద్ధి చేసి అందరికీ అందుబాటులోకి తెస్తాను. విద్యా సౌకర్యం: చిన్నారుల కోసం నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మిస్తాను. మౌలిక సదుపాయాలు: కాలనీలో మిగిలిపోయిన ప్రతి సీసీ రోడ్డును పూర్తి చేస్తాను.పరిశుభ్రత: అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి, పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాను.. నమ్మకానికి ఓటు వేయండి – అభివృద్ధిని గెలిపించండి! "మీ సమస్యే నా సమస్య.. మీ అభివృద్ధే నా లక్ష్యం. ఆశీర్వదించండి.. రాజీవ్ కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా!"

## ఖమ్మం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ B/312/DCL-KMM ఎన్నికలు విజయవంతం అధ్యక్షులుగా మాలోత్ లక్ష్మన్




తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం /జనవరి 30 ఖమ్మం జిల్లా : ఖమ్మం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ B/312/DCL-KMM ఎన్నికలు జరిగిన సందర్భంగా యూనియన్ సభ్యులు 57 ఓట్లు ఉండగా 39 ఓట్లు పోలైనాయి 1 ఓటు చెల్లలేదు అందులో ప్రత్యర్థి తూరుగంటి రాము పైన మాలోత్ లక్ష్మన్ను 38 ఓట్ల మెజార్టీతోటి గెలుపొందడం జరిగింది . ప్రెసిడెంట్ గా ప్రకటించడం జరిగింది . ఈ ఏలక్షన్స్ కు సహకరించిన రైల్వే అధికారులు , వన్ టౌన్ పోలీస్ వారు , ఆర్పిఎఫ్ పోలీసు వారు , జి ఆర్ పి పోలీసు వారు అలాగే డ్రైవర్ల అందరికీ ధన్యవాదాలను నూతన ప్రెసిడెంట్ మాలోతు లక్ష్మణ్ నాయక్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు ఎస్కే మీరా , జిలాని , హుస్సేన్ , ఇమామ్ షాష , గంగుల నరసయ్య , జిల్లా ఉపేందర్ , రాసమల్ల రాజారావు , ఆరింపుల సారయ్య , శ్రీను , ఉపేందర్ , వెంకటేశ్వర్లు , ఆనంద్ , భాస్కర్ , సైదులు , వీరన్న , ప్రసాద్ మరియు డ్రైవర్లు పాల్గొన్నారు .



# మేడారంలో భక్తి పేరుతో నిలువు దోపిడి

## వనదేవతల చెంత ఆధ్యాత్మిక ఉత్సవం.. భక్తులపై మాత్రం ధరల దాడి





తెలుగు గళం న్యూస్ మేడారం: తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర ఒకవైపు కోట్లాది భక్తుల భక్తి పారవశ్యంతో ఉప్పొంగుతుండగా,మరోవైపు విపరీతంగా పెరిగిన ధరలతో సామాన్య భక్తులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అమ్మవార్ల దర్శనంతో మనసు నిండుతున్నా, జేబు ఖాళీ అవుతోందనే ఆవేదనతో భక్తులు మేడారం నుంచి వెళ్తున్నారు.జనవరి 28న సారలమ్మ, 29న సమ్మక్క తల్లులు గద్దెలపైకి రావడంతో జాతర సంపూర్ణంగా ప్రారంభమైంది.రేపు శనివారం (జనవరి 31) వనప్రవేశంతో జాతర అధికారికంగా ముగియనప్పటికీ,భక్తుల రద్దీ మరో పది రోజుల పాటు కొనసాగనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.ములుగు జిల్లా దట్టమైన అడవుల్లో జరిగే ఈ ప్రపంచ ప్రసిద్ధ గిరిజన జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.టీజీఎస్ఆర్టీసీ దాదాపు 4,000 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. శాశ్వత మౌలిక వసతుల కోసం రూ.101 కోట్లు, మొత్తం ఏర్పాట్లకు రూ.150 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దాదాపు 40 వేల మంది అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవార్లకు బంగారం (బెల్లం), కోళ్లు, మేకలు సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసినా, క్షేత్రస్థాయిలో మాత్రం ధరల నియంత్రణ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమ్మవార్లకు సమర్పించే బెల్లం నుంచి మొక్కుల కోసం అవసరమైన కోళ్లు, మేకల వరకు అన్నింటి ధరలు రెట్టింపు అయ్యాయి.బయట మార్కెట్‌లో కిలో రూ.420 ఉండే మేకపోతు ధర మేడారంలో రూ.1000కు చేరింది. మటన్ ధర ఏకంగా కిలో రూ.1500 పలుకుతోంది. కోళ్లు కూడా సాధారణ ధరకు రెండింతలుగా విక్రయిస్తున్నారు. ఇది వ్యాపారం కాదని, భక్తుల అసహాయతను ఆసరాగా చేసుకుని చేస్తున్న నిలువు దోపిడీగా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వసతి విషయంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కనీస సౌకర్యాలు లేని గదులకు కూడా రోజుకు రూ.5,000 నుంచి రూ.6,000 వరకు వసూలు చేస్తున్నారు. గదులు దొరకక చెట్ల నీడన సేదతీరదామనుకున్న భక్తులకు కూడా చేదు అనుభవాలే ఎదురవుతున్నాయి.తోటల్లో చెట్టు కింద కూర్చుని భోజనం చేయాలంటే కూడా రూ.1,000 వరకు అద్దె వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. “చెట్టు నీడకూ కిరాయి” వసూలు చేయడం మానవత్వానికే మచ్చగా భక్తులు విమర్శిస్తున్నారు.టెండర్ల పేరుతో స్టాళ్లు కేటాయించినా, ధరల నియంత్రణపై పర్యవేక్షణ లోపించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, పారిశుధ్యంపై దృష్టి పెట్టినప్పటికీ, ధరల నియంత్రణపై మాత్రం తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.జాతర అధికారికంగా ముగిసినా భక్తుల రద్దీ కొనసాగనున్న నేపథ్యంలో,అధికారులు తక్షణమే ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. భక్తితో మేడారానికి వచ్చిన భక్తుడు, దోపిడీకి గురయ్యామనే ఆవేదనతో కాకుండా, అమ్మవార్ల దీవెనలతో సంతృప్తిగా తిరిగి వెళ్లేలా చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మకు 71 కేజీల బెల్లం (బంగారం) సమర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

### వనదేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్న ఎమ్మెల్యే దంపతులు









తెలుగు గళం న్యూస్ మేడారం: తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, ‘తెలంగాణ కుంభమేళా’గా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మహా జాతరలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్), పద్మ (గణపురం మాజీ జడ్పీటీసీ) దంపతులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వనదేవతలైన శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, దేవస్థాన సిబ్బంది సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.మేడారం జాతరలో గిరిజన సంప్రదాయాల ప్రకారం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆచారంగా భావించే తన బరువుకు సమానమైన నైవేద్యాన్ని సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన బరువుకు సమానంగా 71 కేజీల బెల్లాన్ని వనదేవతలకు నైవేద్యంగా సమర్పించారు.గిరిజన సంప్రదాయంలో బెల్లాన్ని బంగారంతో సమానంగా భావిస్తారని, అందుకే దీనిని “బంగారం సమర్పణ”గా పిలుస్తారని ఆలయ పూజారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్కసారలమ్మ తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో,శాంతియుతంగా, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ మొక్కుకున్నట్లు తెలిపారు. మేడారం జాతర గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తూ దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లుల దర్శనానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు ములుగు పట్టణానికి సమీపంలోని ప్రసిద్ధ గట్టమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు, పూజారులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.మేడారం జాతరకు వెళ్లే భక్తులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని, అందుకే ఈ ఆలయాన్ని ‘గేట్ వే ఆఫ్ మేడారం’గా పిలుస్తారని ఆలయ వర్గాలు తెలిపారు.అనంతరం భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మినీ మేడారం జాతరలో కూడా ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. అక్కడ వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా జాతర కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి, డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు.కమలాపూర్ మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, భద్రత తదితర అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం గిరిజన జాతరలు, సంప్రదాయ పండుగల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారంలో వేధింపులు-మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

## ఇద్దరు యువకుల మానసిక హింస తట్టుకోలేక బలైన కానిస్టేబుల్ అనిత



తెలుగు గళం న్యూస్ వరంగల్: ప్రేమ వ్యవహారంలో ఇద్దరు యువకుల నుంచి ఎదురైన మానసిక వేధింపులను తట్టుకోలేక మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది.వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా పర్వతగురి మండలం సీత్య తండాకు చెందిన అనిత (మహిళా కానిస్టేబుల్) ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయింది.పోలీసుల వివరాల ప్రకారం,మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కొమ్మనపల్లి తండాకు చెందిన రాజేందర్ అనితకు దూరపు బంధువుగా ఉంటాడు.గత నాలుగేళ్లుగా ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పుతూ, నిరంతరం ఫోన్‌లు చేయడం, డ్యూటీలో ఉన్న సమయంలోనూ వీడియో కాల్ చేయాలని ఒత్తిడి చేయడం,ఇతరులతో మాట్లాడవద్దంటూ అనుమానంతో వేధింపులకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.రాజేందర్ ప్రవర్తన నచ్చక అనిత తల్లిదండ్రులు అతనితో వివాహానికి నిరాకరించారు.ఈ నేపథ్యంలో అనిత తన స్నేహితుడు జబ్బార్ లాల్‌తో సన్నిహితంగా ఉంటుందని, అతడిని పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నట్లు రాజేందర్ గుర్తించాడు.దీంతో జబ్బార్ లాల్‌కు అనితపై తప్పుడు సమాచారాన్ని అందించినట్లు పోలీసులు తెలిపారు.రాజేందర్ చెప్పిన మాటల ప్రభావంతో జబ్బార్ లాల్ అనితను వేధించడం ప్రారంభించాడని ఆరోపణలు ఉన్నాయి.డబ్బులు ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని బెదిరింపులకు దిగడంతో, అనిత తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలిసింది.ఈ పరిస్థితుల్లో అనిత రాజేందర్‌కు ఫోన్ చేసి, “మీ ఇద్దరి వల్ల నా జీవితం నాశనం అయింది, చావే దిక్కుగా మారింది” అంటూ ఆవేదన వ్యక్తం చేసినా, అతడు నిర్లక్ష్యంగా “చస్తే చావు” అంటూ స్పందించినట్లు పోలీసులు తెలిపారు.ఈ మాటలతో పూర్తిగా కుంగిపోయిన అనిత గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.అనిత మృతికి కారణమైన మానసిక వేధింపులపై రాజేందర్, జబ్బార్ లాల్ ఇద్దరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటన పోలీస్ శాఖలోనే కాకుండా స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. మహిళలపై మానసిక వేధింపులు ఎంత ప్రమాదకరమైన పరిణామాలకు దారి తీస్తాయో ఈ ఘటన మరోసారి స్పష్టంచేసిందని అధికారులు పేర్కొన్నారు.మానసిక ఒత్తిడి లేదా వేధింపులతో బాధపడుతున్న వారు ఒంటరిగా భావించకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా నిపుణుల సహాయం తీసుకోవాలి అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ లేదా కౌన్సెలింగ్ కేంద్రాలను సంప్రదించాలి అని అధికారులు పేర్కొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ రామావత్ అనిత భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/జనవరి 30: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండా కు చెందిన మహిళా కానిస్టేబుల్ రామావత్ అనిత ఆత్మహత్య చేసుకొని మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద ఘటన పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు గారు భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ గారు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, స్థానిక సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్, సర్పంచ్లు చిటూరి శంకర్, గాడిపెల్లి మహేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మినీ మేడారం జాతరలో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా

### రేగొండ ఏఈ వంగ రాజు ఆధ్వర్యంలో అమలైన ప్రణాళిక

### విద్యుత్ శాఖ సిబ్బందిని అభినందించిన జాతర కమిటీ, భక్తులు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరలో విద్యుత్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించడం విద్యుత్ శాఖ సిబ్బంది విశేష కృషికి నిదర్శనంగా నిలిచింది.జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తుగా పటిష్ట చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.రేగొండ ఏఈ వంగ రాజు ఆధ్వర్యంలో లైన్మెన్ విజయ్,హెల్పర్లు శ్రావణ్, రంజిత్, లెల ప్రభాకర్,విద్యుత్ కాంట్రాక్టర్ ఖలీల్ పాషా బృందం జాతరకు సుమారు వారం రోజుల ముందుగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు.జాతర ప్రాంగణం, ఆలయ పరిసరాలు, రహదారులు, భక్తుల శిబిరాలు, తాత్కాలిక దుకాణాలు, భద్రతా ఏర్పాట్లు ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిరంతరం అందేలా ప్రత్యేక లైన్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాకప్ ఏర్పాట్లు చేశారు. గత మూడు రోజులుగా పగలురాత్రి తేడా లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని జాతర కమిటీ పేర్కొంది.విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ,అంకితభావంతో విధులు నిర్వహించడంతో జాతర విజయవంతంగా కొనసాగుతుందని జాతర చైర్మన్,వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.పలువురు నాయకులు, భక్తులు కూడా వారి సేవలను కొనియాడారు.భక్తుల సౌకర్యమే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి పెద్ద జాతరలు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించవచ్చని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు.


# మహాత్మా గాంధీ వర్ధంతికి ఘన నివాళులు

### వాసవి క్లబ్ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం

సత్తుపల్లి రూరల్, జనవరి 30 (తెలుగు గళం): వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ మరియు సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో, సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) పోలిశెట్టి శ్రీ శివకుమార్, రీజియన్ చైర్పర్సన్ పోకూరి కృష్ణ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వనమా నరేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాజీ కౌన్సిలర్ మల్లూరు అంకమరాజు పాల్గొన్నారు.అలాగే వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు దోసపాటి ప్రసాద్, కిరాణా మర్చంట్ అధ్యక్షులు నడిపల్లి లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ రమేష్, గుండు ఉమామహేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరరావు, అనుమోతు సుబ్బారావు, సూరంపల్లి ఫణికుమార్, కాకర్ల జగన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమ్మక్కసారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో,సుభిక్షంగా జీవించాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: సమ్మక్కసారలమ్మ తల్లుల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి,నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.గురువారం సాయంత్రం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివార్లలో ప్రకృతి ఒడిలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మినీ మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో ఆయన పాల్గొని తల్లులను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ఆదివాసీ సమాజానికి ఆరాధ్య దైవాలైన సమ్మక్కసారలమ్మ తల్లులు భక్తుల కోరికలను నెరవేర్చే శక్తిమంతమైన వనదేవతలని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తొలగిస్తూ, సుఖశాంతులు ప్రసాదించే తల్లుల దర్శనం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. సమ్మక్కసారలమ్మ జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు.నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అన్ని మినీ మేడారం జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు.జాతర సందర్భంగా జీఎస్సార్ జాతర ప్రాంగణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ, సంప్రదాయ పండుగలు, జాతరల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మను దర్శించుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య



తెలుగు గళం న్యూస్ జఫర్గడ్, జనవరి 30: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని జఫర్గడ్ మండల కేంద్రంలో కొలువై ఉన్న సమ్మక్కసారలమ్మ తల్లులను గురువారం స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మండల ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం అమ్మవార్లను హృదయపూర్వకంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకాశం : పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



ఏపీ న్యూస్ ,30 జనవరి (తెలుగు గళం న్యూస్): ప్రకాశం జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఒక భారీ రైలు ప్రమాదం చోటు చేసుకుంది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో ఒక గూడ్స్ రైలు అకస్మాత్తుగా పట్టాలు తప్పింది. ఈ ప్రమాద తీవ్రతకు గూడ్స్ బోగీలు పట్టాలు తప్పి ఏకంగా రెండు లైన్లపై పడిపోవడంతో విజయవాడ – చెన్నై ప్రధాన రైల్వే మార్గంలో కొంత ఇబ్బంది తలెత్తింది. సమాచారం అందుకున్న వెంటనే రైల్వే ఉన్నతాధికారులు, సాంకేతిక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించారు. పట్టాలపై పడిపోయిన బోగీలను తొలగించి దెబ్బతిన్న ట్రాక్‌కు మరమ్మతులు చేసే పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఈ ప్రమాదం కారణంగా రైళ్ల రాకపోకల్లో ఎటువంటి ఆలస్యం జరగలేదని అధికారులు తెలియజేశారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం అందుతోంది. రైల్వే ట్రాక్ పునరుద్ధరణకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# నకిలీ టీ పౌడర్‌పై మెరుపు తనిఖీలు 40 కిలోల నకిలీ టీ పౌడర్ స్వాధీనం

**నకిలీ టీ పౌడర్‌ను గుర్తించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు**



తెలుగు గళం న్యూస్ హనుమకొండ శాయంపేట: హన్మకొండ జిల్లా పరిధిలో నకిలీ ఆహార పదార్థాల తయారీ,విక్రయాలను అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో గురువారం గూడెప్పాడ్ సెంటర్‌కు సమీపంలో ఉన్న ఎంఎం మార్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా వినియోగదారులకు విక్రయానికి ఉంచిన దాదాపు 40 కిలోల నకిలీ టీ పౌడర్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.నాణ్యత ప్రమాణాలకు పూర్తిగా విరుద్ధంగా,అనుమానాస్పదంగా ఉన్న ఈ టీ పౌడర్ ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న టీ పౌడర్‌ను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి,మౌనికలు ప్రజలకు మరియు వ్యాపారులకు నకిలీ టీ పౌడర్‌ను ఎలా గుర్తించాలో ప్రత్యక్షంగా డెమో నిర్వహించి చూపించారు.టీ పౌడర్ రంగు అసహజంగా ఉండడం, వాసనలో తేడాలు, నీటిలో కలిపినప్పుడు రంగు ఎక్కువగా మారడం, మట్టిలాంటి అవశేషాలు కనిపించడం వంటి లక్షణాలు నకిలీ టీ పౌడర్‌కు సూచనలని వివరించారు.అలాగే నాణ్యమైన టీ పౌడర్ వాసన, రుచి సహజంగా ఉంటుందని తెలిపారు.నకిలీ టీ పౌడర్‌ను వినియోగించడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు,ఆరోగ్యపరమైన అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.ప్రజలు ఎల్లప్పుడూ నమ్మకమైన బ్రాండ్లను,సరైన లేబులింగ్,తయారీ తేదీ,గడువు తేదీ ఉన్న ఆహార పదార్థాలనే కొనుగోలు చేయాలని సూచించారు.అనుమానాస్పద ఆహార పదార్థాల విక్రయం లేదా నిల్వలు గుర్తించిన వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.నకిలీ ఆహార పదార్థాల విక్రయానికి పాల్పడిన వారిపై ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో పరకాల రూరల్ సీ.ఐ. రంజిత్ రావు,శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొని ఫుడ్ సేఫ్టీ అధికారులకు పూర్తి సహకారం అందించారు.ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,నకిలీ ఆహార పదార్థాలపై ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై మరో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ : టీటీడీ చైర్మన్



ఏపీ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): తిరుమల : తిరుపతి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సిట్ దర్యాప్తు సక్రమంగా జరుగలేదని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , సభ్యులు ఆరోపించారు. శుక్రవారం తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పూర్తి దర్యాప్తు కోసం మరో సప్లిమెంటరీ చార్జ్‌షీటు దాఖలు చేస్తామని వెల్లడించారు. మైక్రో డీఎన్ఏ చేయాలని కోరుతున్నామని అన్నారు.

సుప్రీంకోర్టుకు సిట్ ఇచ్చిన నివేదిలో ఎక్కడా కూడా లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు వాడలేదని చెప్పలేదని, అదేవిధంగా కల్తీ నెయ్యి వాడారని వెల్లడించిందని అన్నారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాలు, వెన్న లేకుండా 60 లక్షల కిలోల నెయ్యి ఎలా వచ్చింది. కొన్ని కెమికల్స్‌తో కల్తీ నెయ్యిని వాడి సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంచి పెట్టి మహా పాపం చేశారని విమర్శించారు.

లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడి భక్తుల ప్రాణాలతో ఆటలు ఆడుకున్నారని ఆరోపించారు. నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ముఠా మేస్త్రీ వైఎస్ జగన్ సహకారం లేనిదే ఒక ప్రైవేట్ వ్యక్తి నెయ్యి సరఫరా ద్వారా కోట్లాది రూపాయలు లావాదేవీలు జరుపడం సాధ్యమేనా అంటూ ప్రశ్నించారు.

ఐదేళ్లపాటు ప్రతి విషయంలోనూ నియమ, నిబంధనలను తూట్లు పొడిచి టీటీడీని భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. క్రిమినల్స్ అంతా కలిసి ప్రణాళిక ప్రకారం హిందువు మనోభావాలను దెబ్బదీసే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హిందువులంతా ఏకమై శ్రీవారి ఆలయాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేటు స్కూల్ బస్సును ఢీకొన్న కంటైనర్..

**తెగిపడిన విద్యార్థి నాలుక.. 16 మందికి తీవ్ర గాయాలు**




ఏపీ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గంగాధర నెల్లూరు పరిధిలోని శ్రీరంగరాజపురం మండలంలోని బీసీ కాలనీ సమీపంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సును కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిలో ఓ విద్యార్థి నాలుక తెగిపోయింది.

భానోదయ పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకుని వెళుతుండగా.. బీసీ కాలనీ సమీపంలో ఎదురుగా అతి వేగంతో దూసుకొచ్చిన ఒక కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కంటైనర్ ఢీకొనడంతో బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనలతో కేకలు వేశారు. ఆ అరుపులు విన్న స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో సుమారు 16 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి నాలుక తెగిపడింది. తీవ్రంగా గాయపడిన విద్యార్థులను శ్రీరంగరాజపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ఈ ప్రమాదంతో చిత్తూరు– పుత్తూరు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో మితిమీరిన వేగంగా రావడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే స్కూల్ బస్సు ఫిట్‌నెస్, డ్రైవర్ పరంగా లోపాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## తప్పు తెలుసుకున్న కొత్త దంపతులు.. తిరుమల కొండపై తీసిన ఫొటోలు డిలీట్



ఏపీ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): తిరుమల కొండపై ముద్దులు పెట్టుకుంటూ ఫొటోలు దిగిన కొత్త జంట తమ తప్పును తెలుసుకున్నారు. శ్రీవారి ఆలయం ముందు ఫొటోషూట్ చేసినందుకు క్షమాపణలు చెప్పారు. శ్రీవారి సేవ ద్వారా ప్రాయశ్చిత్తం చేసుకుంటామని తెలిపారు.

తిరువణ్ణామలైకి చెందిన తిరుమాల్ గాయత్రి దంపతులు ఇటీవల తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ వేదికలో వివాహం చేసుకున్నారు. వివాహానంతరం ఆలయ ప్రాంగణంలో ఫొటోగ్రఫీ చేయరాదనే నిబంధన తమకు ముందుగా తెలియకపోవడంతో, అనుకోకుండా కొన్ని ఫోటోలు తీసినట్లు వారు తెలిపారు.

అయితే, ఇది ఆలయ నియమాలకు విరుద్ధమని తెలిసిన వెంటనే, ఆ ఫోటోలను పూర్తిగా తొలగించినట్లు వారు స్పష్టం చేశారు. ఈ అనుకోని తప్పు పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన దంపతులు.. భక్తులు, టీటీడీ అధికారులను క్షమాపణలు కోరారు. తాము చేసిన తప్పునకు ప్రాయశ్చిత్తంగా, శ్రీవారి సేవా సేవ ద్వారా సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని దంపతులు తెలిపారు. భక్తిసేవ ద్వారా తమ తప్పును పరిహరించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆలయ సంప్రదాయాలు, నియమాలు ప్రతి భక్తుడూ తప్పనిసరిగా గౌరవించాల్సినవేనని, ఈ సంఘటన ద్వారా తాము గుణపాఠం నేర్చుకున్నామని దంపతులు పేర్కొన్నారు.

## బావిలో చిరుత మృతదేహం.. బయటకు తీసి దహనక్రియలు



ఏపీ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): చిత్తూరు చెన్నమ్మగుడిపల్లి వద్ద బావిలో చిరుతపులి మృతదేహం లభ్యమైంది. గురువారం రాత్రి స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. రాత్రి చీకటిగా ఉండటంతో అటవీశాఖ అధికారులు మృతదేహం బయటకు తీయలేదు. మొదట వారు ఇది హైనా మృతదేహం ఉంటుందని భావించారు. అయితే శుక్రవారం ఉదయం అటవీశాఖ సిబ్బంది చెన్నమ్మగుడిపల్లి వద్ద బావిలో ఉన్న మృతదేహం బయటకు తీయడంతో... అది చిరుత పులిగా తేలింది. వెంటనే వారు హడావిడిగా ఈ చిరుత మృతదేహానికి దహన క్రియలు చేసేశారు.

అయితే ఈ చిరుత ఎలా మృతి చెందింది...?, ఎక్కడ నుంచి వచ్చింది అనేది తేలాల్సి ఉంది. చిత్తూరు పరిసర మండలాల్లో పశువులను చిరుత చంపేస్తోందని ఇటీవల కాలంలో బాగా ప్రచారం జరిగింది. అయితే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులు నిర్ధారించలేదు. ఇప్పుడు చిరుత బావిలో మృతదేహం కనిపిపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ చిరుత పులి బావిలో ఎలా పడిందో అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# మళ్లీ యాక్టివేట్ అయిన కోహ్లీ ఇన్ స్టా అకౌంట్




స్పోర్ట్స్ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రాత్రి నుండి కనిపించకుండా పోయింది. 27 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్న కోహ్లీ అకౌంట్ కనిపించకుండా పోవడంతో అభిమానులు, ఫాలోవర్లు కంగారుపడ్డారు. అయితే ఇప్పుడు ఆయన అకౌంట్ మళ్లీ యాక్టివేట్ అయింది. ఇప్పటి వరకు యూజర్ నాట్ ఫౌండ్ అని రాగా తిరిగి అకౌంట్ కనిపించడంతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. అన్న వచ్చాడోచ్ అంటూ సోషల్ మీడియాలో మీమ్స్ షేర్ చేస్తున్నారు. ఇక కోహ్లీ ఇన్ స్టా కనిపించనంతసేపు తెగ కంగారుపడిపోయారు.

ట్విట్టర్ లో కనిపిస్తున్నా ఇన్ స్టాలో ఎందుకు మాయం అయ్యాడని ఆందోళన చెందారు. ఇన్ స్టాలో అనుష్కను ట్యాగ్ చేస్తూ వదినా అన్న అకౌంట్ కు ఏమైంది అంటూ ప్రశ్నించారు. ఇక అకౌంట్ తిరిగి రావడంతో టెక్నికల్ గ్లిచ్ కారణంగా విరాట్ ఇన్ స్టా మాయమైందా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే జరిగితే ఇతరుల ఖాతాలు కూడా కనిపించకుండా పోవాలి కదా అనే ప్రశ్నలు సైతం తలెత్తుతున్నాయి. అయితే దీనిపై క్లారిటీ రావాలంటే కోహ్లీ లేదా ఇన్ స్టాగ్రామ్ స్పందించాల్సి ఉంది.

# టీ20 వరల్డ్ కప్-2026లో భారత్‌కు వాళ్లిద్దరే బలం : రోహిత్ శర్మ




స్పోర్ట్స్ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): త్వరలోనే జరగబోయే టీ20 ప్రపంచకప్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీమిండియాకు ప్రధాన బలమని భారత మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. తాజాగా జియో స్టార్‌తో రోహిత్ మాట్లాడుతూ..'బుమ్రా, అర్ష్‌దీప్ ఉండటం బిగ్ పాజిటివ్. బంతిని స్వింగ్ చేస్తూ త్వరగా వికెట్లు తీసే అర్ష్‌దీప్ జట్టుకు భారీ బలం. అతను కొత్త బంతితో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేస్తాడు. ఆరంభించడం, ముగించడం చాలా కీలకం. ఆ రెండూ అతను చేయగలడు. కొత్త బంతితో అర్షదీప్ లెఫ్ట్ హ్యాండర్లను స్లిప్‌లో చిక్కకునేలా స్వింగ్ చేశాడు. అదే రైట్ హ్యాండర్ల అయితే ప్యాడ్లను టార్గెట్ చేస్తాడు.'అని అర్ష్‌దీప్ నైపుణ్యాల గురించి చెప్పాడు.

టీ20 వరల్డ్ కప్–2024లో సౌతాఫ్రికాతో ఫైనల్‌లో అతని ఫర్ఫామెన్స్‌ను గుర్తు చేశాడు. 'ఫైనల్‌లో అద్భుతంగా రాణించాడు. బాగా బ్యాటింగ్ చేస్తున్న డికాక్‌ను అవుట్ చేశాడు. 19వ ఓవర్‌లో 2 లేదా 3 రన్సే చేసి సౌతాఫ్రికాపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఈ ప్రపంచకప్‌లోనూ అతను భారత్ తరపున కీ రోల్ పోషిస్తాడు'అని తెలిపాడు. మరోవైపు, హార్దిక్ పాండ్యా జట్టుకు సమతుల్యతను తీసుకొస్తాడన్నాడు. బౌలర్‌గా, ఫినిషర్‌గా అతను కీలక పాత్ర పోషిస్తాడని దీమా వ్యక్తం చేశాడు.

'5,6,7 స్థానాల్లో బ్యాటింగ్ చేయడం కష్టం. అందుకే హార్దిక్ పాత్ర కీలకం. అతని బౌలింగ్ గురించి అందరికీ తెలుసు. కీలక సమయాల్లో బౌలింగ్ చేస్తాడు. కొత్త బంతితో, మిడిల్‌లో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలడు. ఆరుగురు బౌలర్లతో ఆడటమే కాకుండా బ్యాటింగ్ లోతును పెంచడానికి అతను ఉపయోగపడతాడు.'అని చెప్పుకొచ్చాడు. ఇక, స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలను తుది జట్టులో తీసుకోవడం కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గంభీర్‌లకు బిగ్ చాలెంజ్ అని చెప్పాడు. వాళ్లిద్దరూ ఆడాలంటే భారత్ ఇద్దరూ పేసర్లను మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని, అది సవాల్‌తో కూడుకున్నదన్నాడు. తానైతే ఇద్దరిని ఆడిస్తానని, బ్యాటర్లు వారిని అర్థం చేసుకోలేరని చెప్పాడు.

# ఒలింపియన్ పీటీ ఉష కుటుంబంలో తీవ్ర విషాదం.. భర్త శ్రీనివాసన్ హఠాన్మరణం



స్పోర్ట్స్ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ పీటీ ఉష ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె భర్త వి.శ్రీనివాసన్ (67) శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం తెల్లవారుజామున శ్రీనివాసన్ తన నివాసంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ, అప్పటికే శ్రీనివాస్ మరణించినట్లుగా వైద్యులు ధృవీకరించారు.

శ్రీనివాసన్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. స్వయంగా కబడ్డీ క్రీడాకారుడైన ఆయన 1991లో పీటీ ఉషను వివాహం చేసుకున్నారు. వారికి విఘ్నేష్ ఉజ్వల్ కుమారుడు ఉన్నారు. క్రీడా జీవితంలో ఆమె నడుపుతున్న ఉష స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్ అభివృద్ధిలో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించారు. శ్రీనివాసన్ ఆకస్మిక మృతి పట్ల పలువురు క్రీడాకారులు, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పీటీ ఉష సాధించిన విజయాల వెనుక ఆయన నిరంతర ప్రోత్సాహం ఉందని క్రీడాలోకం కొనియాడుతోంది.

# గంభీర్ నిర్ణయాలు టీమిండియాకు ప్రమాదకరం.. బ్రియన్ లారా సంచలన వ్యాఖ్యలు!




స్పోర్ట్స్ న్యూస్ , 30 జనవరి (తెలుగు గళం న్యూస్): భారత క్రికెట్ ప్రస్తుత పరిస్థితిపై వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియన్ లారా సంచలన వ్యాఖ్యలు చేశారు. టీమిండియా ప్రస్తుతం కేవలం టీ20 క్రికెట్‌లో మాత్రమే బాగానే ఆడుతోందని, అది కూడా జట్టు సమిష్టి ఆట కంటే వ్యక్తిగత ప్రతిభ వల్లే విజయాలు సాధ్యమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ జట్టుగా విఫలమైతే.. కీలక మ్యాచ్‌ల్లో ఓటమి తప్పదని లారా హెచ్చరించారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యవహార శైలిపై లారా తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. జట్టులో గంభీర్ తీసుకుంటున్న యాదృచ్ఛిక నిర్ణయాలు సరికాదని, అవి భారత క్రికెట్‌కు నష్టం కలిగిస్తున్నాయని లారా అన్నారు. గౌతీ హయాంలో టెస్టు, వన్డే ఫార్మాట్లలో భారత్ ప్రదర్శన భారీగా పడిపోయిందని మండిపడ్డారు.

బీబీసీ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బ్రియన్ లారా మాట్లాడుతూ 'టీ20 క్రికెట్‌లో భారత్ ఫలితాలు బాగున్నాయి. అయితే ఎక్కువ విజయాలు వ్యక్తిగత ఇన్నింగ్స్‌ల వల్లే సాధ్యమవుతోంది. జట్టు సమిష్టిగా ఆడిన సందర్భాలు తక్కువ. టీ20 వరల్డ్‌కప్ లాంటి పెద్ద టోర్నీలో ఇది ప్రమాదకరం. మెగా టోర్నీలలో భారత్ జట్టుగా విఫలమైతే కీలక మ్యాచ్‌ల్లో ఓటమి తప్పదు. 2026 టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ విఫలమైతే అసలు సమస్యలు బయటపడతాయి' అని అన్నారు.

'కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవి కావు. అతని నిర్ణయాల వల్ల భారత జట్టు టెస్ట్, వన్డే ఫార్మాట్లలో ప్రదర్శన పూర్తిగా దిగజారింది. ఒకప్పుడు భారత్ గడ్డపై గెలవాలంటే ప్రత్యర్థి జట్లు వంద రకాల వ్యూహాలతో రావాల్సి వచ్చేది. ఇప్పుడు మాత్రం ఏ జట్టు వచ్చినా వైట్‌వాష్ చేసేస్తోంది. ఈ పరిస్థితి భారత క్రికెట్‌కు తీవ్ర ప్రమాదం. భారత క్రికెట్‌ను కాపాడాలంటే బీసీసీఐ వెంటనే గంభీర్‌ను కోచింగ్ సెటప్ నుంచి తప్పించాలి. ఆలస్యం చేస్తే తీవ్ర నష్టంజరుగుతుంది' అని బ్రియన్ లారా హెచ్చరించారు. లారా వ్యాఖ్యలతో భారత క్రికెట్ వర్గాల్లో మరోసారి చర్చ మొదలైంది. ఇప్పటికే కోచింగ్ నిర్ణయాలు, జట్టు ఎంపికలపై విమర్శలు ఎదుర్కొంటున్న గంభీర్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఈ వ్యవహారంపై గంభీర్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

# సినిమా న్యూస్



# డేంజర్‌లో కృతి శెట్టి సినీ కెరీర్

'ఉప్పెన' చిత్రంతో టాలీవుడ్‌లో సెన్సేషనల్ బ్యూటీగా మారిన కృతి శెట్టి, ప్రస్తుతం తన కెరీర్‌ను కాపాడుకునే ప్రయత్నంలో ఉంది. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో వరుస విజయాలు అందుకున్నప్పటికీ, ఆ తర్వాత నటించిన చిత్రాలన్నీ వరుసగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో కోలీవుడ్‌కు చెక్కేసింది. అయితే అక్కడ కూడా ఈ బ్యూటీకి అదృష్టం కలిసి రావడం లేదు. ఇటీవల విడుదలైన 'వా వాతియార్' చిత్రం మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకోవడం కృతి శెట్టిని ఒకింత ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో కృతి శెట్టి ఆశలన్నీ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంపైనే ఉన్నాయి. సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తుండగా, ఎస్.జె. సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు.

గత ఏడాది విడుదల కావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 12న ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అయితేకృతి శెట్టి ఇండస్ట్రీలో కొనసాగాలంటే ఈ సినిమా హిట్ అవ్వడం అత్యంత కీలకంగా మారింది. ఒకవేళ ఈ చిత్రం కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోతే, తమిళంతో పాటు తెలుగులోనూ ఆమెకు అవకాశాలు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో నెటిజన్లు కృతి కెరీర్ ప్రమాదంలో ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ బేబమ్మకు మళ్లీ క్రేజ్‌ను తెచ్చిపెడుతుందా? లేక ఇండస్ట్రీకే దూరం చేస్తుందా? అనేది అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. అయితే పలు సార్లు వాయిదా పడిన 'వా వాతియార్' ఆశించినంత స్థాయిలో ఆడలేదు.. ఇక 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' కూడా అలా కాకుండా కృతి అదృష్టం వల్ల హిట్ అందుకుంటే.. అమ్మడు క్రేజ్ పూర్తిగా మారిపోనుంది.

# బాలయ్య ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

## 'భగవంత్ కేసరి'కి ప్రీక్వెల్ ప్లాన్




వరుస విజయాలతో టాలీవుడ్‌లో తిరుగులేని సక్సెస్ రేట్‌ను కొనసాగిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, తన తదుపరి ప్రాజెక్టులపై తాజాగా క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవితో ఆయన తెరకెక్కించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 360 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త రికార్డులను సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న అనిల్, నందమూరి బాలకృష్ణతో తాను గతంలో చేసిన 'భగవంత్ కేసరి' చిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు.

ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. బాలయ్య అభిమానుల నుండి వస్తున్న విపరీతమైన అభ్యర్థనల మేరకు 'భగవంత్ కేసరి' చిత్రానికి ప్రీక్వెల్ లేదా సీక్వెల్ రూపొందించే ఆలోచనలోతాను ఉన్నట్లు అనిల్ స్పష్టం చేశారు. ముఖ్యంగా భగవంత్ కేసరి అనే పవర్‌ఫుల్ పాత్ర పోలీస్ ఆఫీసర్‌గా మారకముందు అతని గత జీవితం ఎలా ఉండేది, ఆ క్యారెక్టర్ వెనుక ఉన్న అసలు సంఘర్షణ ఏమిటి అనే అంశాలతో కూడిన ప్రీక్వెల్ కథ సిద్ధం చేస్తే అది మరో స్థాయిలో ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తన కెరీర్‌లోనే ఈ చిత్రం ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్న అనిల్ రావిపూడి, బాలయ్య బాబును సరికొత్త మాస్ కోణంలో చూపించేందుకు కథా చర్చలు జరుపుతున్నట్లు తెలపడంతో నందమూరి అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఇండస్ట్రీలో దాని కోసమే ప్రయత్నిస్తాను

## విజయ్ సేతుపతి



విలక్షణ నటనతో 'మక్కల్ సెల్వన్'గా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి కొత్త చిత్రం 'గాంధీ టాక్స్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా డబ్బు, వృత్తిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కిశోర్ బెలెకర్ దర్శకత్వంలో మూకీ చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా నేడు విడుదలైన నేపథ్యంలో, ఆయన తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరికీ డబ్బు చాలా ముఖ్యమని, అది ఆహారం లాంటి ప్రాథమిక అవసరమని ఆయన కుండబద్దలు కొట్టినట్లు తెలిపారు.డబ్బుతో తనకున్న సంబంధం ఎప్పుడూ మారలేదని, ఇప్పటికీ దాని కోసమే కష్టపడుతున్నానని విజయ్ సేతుపతి పేర్కొన్నారు.

"మనం కష్టపడి పనిచేసి మంచి ఫలితాన్ని ఇస్తేనే ప్రజలు మనకు తగిన పారితోషికం ఇస్తారు. లేదంటే ఇవ్వరు" అని ఆయన నిజాయితీగా చెప్పారు. కేవలం సంపాదన కోసం మాత్రమే కాకుండా, పని పట్ల అంకితభావం ఉండాలని, అప్పుడే మనకు గుర్తింపుతో పాటు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఆనందాన్ని డబ్బుతో ముడిపెట్టడం సరికాదని ఈ సందర్భంగా విజయ్ సూచించారు. "పనులే మనకు అసలైన ఆనందాన్ని ఇస్తాయి, మనం పొరపాటుగా ఆ సంతోషాన్ని డబ్బుతో పోలుస్తున్నాం" అంటూ జీవిత సత్యాన్ని వివరించారు. అదితిరావు హైదరి, అరవింద్ సామి ప్రధాన పాత్రల్లో నటించిన 'గాంధీ టాక్స్' చిత్రంలో కేవలం హావభావాలతోనే మెప్పించిన విజయ్, తన మాటలతో కూడా ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## దసరా బరిలో

# ప్రభాస్ 'ఫౌజీ'




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా క్లాసిక్ చిత్రాల డైరెక్టర్ హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఫౌజీ'. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మిస్తోంది. సినిమాపై ఇప్పటికే అభిమానుల్లో విపరీతమైన అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం రిలీజ్ పై సోషల్ మీడియాలో ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా విడుదల చేసేందుకు పక్కా ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. అందుకోసం ప్రభాస్ కూడా ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యే వరకు తన డేట్స్‌ని కేవలం 'ఫౌజీ' చిత్రానికే ఇవ్వాలని నిర్ణయించుకున్నాడట. ఈ నేపథ్యంలో స్పిరిట్ షూటింగ్స్‌కు తాత్కాలికంగా విరామం ఇచ్చి, పూర్తి ఫోకస్ మొత్తం హను రాఘవపూడి సినిమాపై ఉంచాలని ఫిక్స్ అయ్యాడట. దాంతో ఈ సినిమా చిత్రీకరణ ఎలాంటి ఆటంకాలు లేకుండా శరవేగంగా చేసేలా ప్లాన్ చేస్తున్నాడు హను. 1940ల నాటి స్వాతంత్ర పోరాట నేపథ్యంతో సాగే ఈ పీరియడ్ డ్రామాలో విజువల్స్ మరియు టెక్నికల్ అంశాలు ప్రేక్షకులను అబ్బురపరిచేలా ఉంటాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా హను రాఘవపూడి తన సినిమాల్లో చూపించే పెయింటింగ్ లాంటి విజువల్స్, 'ఫౌజీ'లో మరిన్ని హంగులతో కనువిందు చేయనున్నాయి. భారీ సెట్టింగులు, యుద్ధ సన్నివేశాలు మరియు అప్పటి కాలం నాటి వాతావరణాన్ని రీ-క్రియేట్ చేసేందుకు మేకర్స్ ఏమాత్రం రాజీ పడటం లేదు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తోంది.

# నెట్‌ఫ్లిక్స్‌లో 'ధురంధర్'

## ఆ 10 నిముషాలు రిమూవ్




బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ యాక్టర్ అక్షయ్ ఖన్నా విలన్‌గా నటించిన భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'ధురంధర్'. బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట ముగించుకుని, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో రచ్చ చేసేందుకు వచ్చేసింది. సంచలన దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. థియేటర్లలో చూసిన సినిమా కంటే ఓటీటీ వెర్షన్ మరింత ప్రత్యేకంగా ఉండబోతోందని ఆశించిన ఫ్యాన్స్ కు నిరాశకలిగించింది నెట్ ఫ్లిక్స్. థియేట్రికల్ వెర్షన్ 3 గంటల 34 నిముషాలు ఉంటే నెట్ ఫ్లిక్స్ లో 3 గంటల 25 నిముషాలు మాత్రమే స్ట్రీమింగ్ కు తీసుకు వచ్చింది. మొత్తంగా 10 నిమిషాల నిడివి తగ్గించింది నెట్ ఫ్లిక్స్. పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని, ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, మరియు కన్నడ భాషల్లో అందుబాటులోకి తెచ్చారు. సౌత్ ఇండియాలో కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండటంతో, డిజిటల్ ప్రీమియర్ కు భారీ రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉంది. థియేటర్లలో ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన 'ధురంధర్', ఓటీటీ ప్రపంచంలో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.